ప్రజాశక్తి

శుక్రవారం 10 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ పోలీసులు

ఏసీబీకి చిక్కిన పోలీసులు

చుండూరు ఎస్ఐ, రైటర్, కానిస్టేబుల్ అరెస్టు

ప్రజాశక్తి-భట్టిప్రోలు (చుండూరు)

రూ.45 వేలు లంచం తీసుకుంటూ.. చుండూరు ఎస్ఐ, రైటర్, కానిస్టేబుల్ ఏసీబీకి పట్టుబడ్డ ఘటన గురువారం జరిగింది. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తే తెలిపిన వివరాల ప్రకారం.. చుండూరు, కొత్తపాలెంకు చెందిన బత్తుల గోవిందుకు చెందిన స్థలంలో ఈ ఏడాది అక్టోబర్ ఏడున రెవెన్యూ అధికారులు కంపోస్టు యార్డు ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేశారు. ఈ స్థలం తనదని ఇందులో ఏర్పాటు చేయడానికి వీలులేదని గోవిందు అడ్డుకున్నాడు, దీనిపై విధులకు ఆటంకం కలిగించారనే నెపంతో అతనిపై అదేరోజు చుండూరు తహశీల్దార్ సూచనలతో ఫీల్డ్ అసిస్టెంట్ నాగమల్లేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చుండూరు పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు చేశారు. అతనికి చెందిన స్కార్పియో వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కారును విడిపించడానికి, అరెస్టు చేయకుండా ఉండటానికి బత్తుల గోవిందును పోలీసులు లంచం డిమాండ్ చేశారు. రూ.75 వేలు ఇచ్చేందుకు గోవిందు ఒప్పుకున్నాడు. ఇందులో రూ.30 వేలను ముందు

పశ్చిమాన పాతాళానికి జలం

- ఆందోళనకరంగా నీటి వనరులు
- కేంద్ర భూగర్భజల బోర్డు శాస్త్రవేత్తల పరిశీలన నివేదిక
- ఏడు మండలాల్లో సమగ్ర సర్వే..
- చేపట్టాల్సిన చర్యలపై సూచనలు
- తక్షణం సహాయక చర్యలు చేపట్టకుంటే సాగు, తాగునీటికి తీవ్ర ముప్పు



సర్వే చేసిన ప్రాంతాన్ని సూచించే మ్యాప్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పశ్చిమ ప్రాంతంలో నీటి వనరులు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని కేంద్ర భూగర్భ జల బోర్డు శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేశారు. గత నెలలో జిల్లాలోని పశ్చిమప్రాంతంలో ఏడు మండలాల్లో అనేక అంశాలపై సమగ్ర సర్వే చేపట్టారు. భౌగోళిక స్వభావం, భూగర్భ జలాలు, చెరువులు, బోర్లు, బావులు, నీటి లభ్యత, వర్షపాతం, తాగునీటి పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులు, దీర్ఘకాలికంగా నీటివనరుల పరిస్థితి, వ్యవసాయం తీరుతెన్నులపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేసిన అంశాలపై సమగ్ర నివేదికలు రూపొందించారు. అన్ని అంశాల్లోనూ ప్రమాణాలు, పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయని నివేదికల్లో స్పష్టం చేశారు. తీసుకోవాల్సిన చర్యలపైనా స్పష్టంగా సూచనలు చేశారు.

నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టకపోతే రానున్న కాలంలో తాగునీటికే కాకుండా సాగునీటికి, మానవాళికి తీవ్ర ముప్పు తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ సర్వే వివరాలను గ్రామీణ నీటిసరఫరా శాఖకు అందజేశారు. జిల్లాలో ఆర్‌డబ్ల్యుఎస్ విభాగంతో సమన్వయంతో ఈ సర్వే చేపట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఉన్న పశ్చిమప్రాంతంలో చేపట్టాల్సిన నీటివనరుల అభివృద్ధి ప్రాజెక్టులను పూర్తిచేయాలి. అందుకు ప్రత్యామ్నాయంగా వెలిగొండ ప్రాజెక్టు ఒక్కటే కనిపిస్తోంది. దీనిపైనా ఏళ్ల తరబడి నిర్లక్ష్యం కొనసాగుతోంది. నీటి వనరులను కాపాడుకునే చర్యలు చేపట్టడం ఒక్కటే ప్రత్యామ్నాయమని శాస్త్రవేత్తలు సూచించారు.

ఏడు మండలాల్లో సమగ్ర సర్వే..

పశ్చిమాన దోర్నాల, మార్కాపురం, పెద్దారవీడు, పుల్లలచెరువు, తర్లుపాడు, త్రిపురాంతకం, వైపాలెం మండలాల్లో ఈ సర్వే జరిగింది. 4012 చ.కి.మీ.ల ప్రాంతం ఈ సర్వే పరిధిలోకి వచ్చింది. ఇందులో 2237.04 చ.కి.మీ. ఫారెస్టు ఏరియా ఉంది. 4,24,042 మంది జనాభా ఉన్న 154 గ్రామాల్లో సర్వే చేశారు. ఈ ఏడు మండలాల్లో వర్షపాతాన్ని పరిశీలిస్తే అన్ని మండలాల్లోనూ లోటు నమోదైంది. ఏడాది కురిసిన వర్షం చూస్తే అన్ని మండలాల్లో 42 నుంచి 50 మి.మీ.లు వర్షం లోటుగా ఉన్నట్లు గుర్తించారు. 1970 నుంచి 2020 వరకూ వర్షపాత వివరాలు సేకరించారు. కృష్ణా బేసిన్, గుండ్లకమ్మ, పాలేరు, ముసి నదుల పరిధిలో ఎంత విస్తీర్ణం ఉందో కూడా తేల్చారు.

వ్యవసాయం కూడా ఇదే పరిస్థితి..

వర్ష ఆధారితం కావడంతో వ్యవసాయం కూడా సజావుగా లేదని తేల్చారు. వరి, జొన్న, మొక్కజొన్న, పల్సెస్ ముఖ్య పంటలుగా ఉన్నట్లు గుర్తించారు. వ్యవసాయ బోర్లు 45,994 ఉన్నట్లు గుర్తించారు. 49 శాతం విస్తీర్ణం భూగర్భజలాలపైనే సాగులో ఉంది. 10 శాతం సాగు సర్ఫేస్ వాటర్‌పై ఆధారపడింది. వెలుగొండ ప్రాజెక్టు కింద సాగునీరు, తాగునీరు అంశాలను సేకరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 239.109 చ.కి.మీ.లు వెలుగొండ కింద 126.46 చ.కి.మీ.లు ఈ మండలాల పరిధిలోకి వస్తుందని గుర్తించారు. మైనర్ ఇరిగేషన్ స్థితిగతులపైనా అధ్యయనం ▶ 2లో

వైసిపిలో టిక్కెట్ల కుంపట్లు

- మార్కాపురంలో విజయసాయిరెడ్డి ప్రకటనతో ప్రకంపనలు
- పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె అసంతృప్తి.. అసమ్మతి నేతల భేటీ
- నియోజకవర్గాలకు దూరంగా మాజీ మంత్రి బాలినేని
- స్థానాల మార్పు యోచనపై సిట్టింగుల్లోనూ అయోమయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపిలో అసంతృప్తులు, అసమ్మతులు తారాస్థాయికి చేరుతున్నాయి. పార్టీలో అంతర్గత సంక్షోభం రోజురోజుకూ పెరుగుతుందన్న చర్చ సర్వత్రా సాగుతోంది. సమన్వయం ఎండమావిగా మారింది. ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. నేతల మధ్య దాదాపుగా ఐక్యత లోపించింది. ఎన్నికల్లో టిక్కెట్ల కోసం ఎవరిదారి వారిదే అన్నట్లుగా ఉంది. జిల్లా నాయకత్వం పైనా స్పష్టత లేదు.

కోఆర్డినేటర్‌గా విజయ సాయిరెడ్డి నియమితులయ్యాక జిల్లాకు వచ్చి రెండు రోజుల పాటు వాడివేడిగా భేటీలు నిర్వహించారు. జిల్లా పగ్గాలు బాలినేనికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జరిగిన కొన్ని పరిణామాలపై ఆయన కలత చెందారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీలో తన స్థానంపై తనకుతాను ప్రశ్నించుకోవాల్సిన పరిస్థితీ దాపురించింది. ఆయన ఇటీవల అసంతృప్తులు.. ఆ తర్వాత సిఎం జగన్‌తో భేటీలు జరిగినా వాటి ఫలితం ఏమిటనేదీ స్పష్టత లేదు. ఆయన ఇంకా నిర్వేదంలోనే ఉన్నారనే చర్చ సాగుతోంది. జిల్లాలో జరిగే ఇతర నియోజకవర్గాల్లోని కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. ప్రోటోకాల్ లేదని కొన్నిసార్లు.. పిలిచినా వెళ్లకపోవడం కొన్ని సార్లు జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్న సాధికారిక సభలకూ ఆయన మొక్కుబడిగానే హాజరయ్యారు. మార్కాపురం వెళ్లినా కనిగిరిలో జరిగిన సభకు దూరంగా ఉన్నారు. కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి జిల్లాలో ఉన్నా బాలినేని ఒంగోలులోనే ఉన్నారు. ఈ పరిస్థితికి కారణాలు ఏమిటన్నదీ స్పష్టత లేదు. ఇక మార్కాపురంలో జరిగిన సాధికారిక సభలో విజయసాయిరెడ్డి ప్రకటన పార్టీలో ప్రకంపనలు రేపింది. వచ్చే ఎన్నికల్లో సిట్టింగు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గెలిపించాలని కోరారు. దీంతో పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అసంతృప్తిగా ఉన్నారు. కనిగిరిలో జరిగిన సాధికారిక సభలకు దూరంగా ఉన్నారు. జంకె మార్కాపురం టిక్కెట్టు ఆశిస్తున్నారు. పార్టీ పెద్దలకు తనకు టిక్కెట్టు ఇవ్వాలని స్పష్టంగా చెబుతున్నారు. ఆయన అధిష్టానంపై ఆశతో ఉన్నారు. అయితే విజయసాయిరెడ్డి బహిరంగంగా ఈ ప్రకటన చేయడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికే తిరిగి ఎన్నికల్లో టిక్కెట్టు అనే స్పష్టత వచ్చింది. దీంతో అక్కడ ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తులు రేగాయి. గురువారం నాడు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డితో వెన్నా హనుమారెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులు భేటీ అయ్యారు. మార్కాపురం టిక్కెట్టుపైనే చర్చించుకున్నారు. అధిష్టానానికి తమ అసంతృప్తిని మాత్రం స్పష్టంగా తెలిసేలా చేస్తున్నారు. మార్కాపురంలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై జిల్లా నేతలు దృష్టి సారించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఇక అనేక నియోజకవర్గాల్లో టిక్కెట్లపై గందరగోళం కొనసాగుతోంది. మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండపిలో పోటీ చేయించాలనే ఆలోచనపైనా తర్జనభర్జనలు జరుగుతున్నాయి. మంత్రి ఆదిమూలపు మాత్రం నియోజకవర్గం వీడి ▶ 2లో

సజావుగా మాక్ పోలింగ్

- పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్
- నేటితో ముగియనున్న ఎఫ్ఎల్‌సి ప్రక్రియ

ఈవిఎం మాక్‌పోలింగ్ కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈవిఎంల పరిశీలన ప్రక్రియ పూర్తి కావటంతో గురు, శుక్రవారాలలో మాక్ పోలింగ్‌ను సజావుగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములలో నిర్వహిస్తున్న ఈవిఎం మాక్‌పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ దినేష్‌కుమార్ పరిశీలించారు. నిర్వహణ తీరుపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎంలను ర్యాండమ్‌గా ఎంపిక చేసి మొదటి రౌండ్‌లో ఒక శాతం ఈవిఎంలలో 1200 ఓట్లు, రెండో రౌండ్‌లో 2 శాతం ఈవిఎంలలో 1000 ఓట్లు, మూడో రౌండ్‌లో 2 శాతం ఈవిఎంలలో 500 ఓట్లు చొప్పున రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డమ్మీ గుర్తులతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు వివరించారు. శుక్రవారం లోడింగ్ టెస్ట్ ఉంటుందని, ఒక కంట్రోల్ యూనిట్‌కు నాలుగు బ్యాలెట్ యూనిట్లు అనుసంధానం చేసి ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి ప్రక్రియ మొత్తం శుక్రవారం సాయంత్రంతో ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్ఒ ఆర్.శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వైసిపి), స్వరూప్ (టిడిపి), ఎస్‌కె రసూల్ (కాంగ్రెస్), బి.రాజశేఖర్'(బిజెపి), సుదర్శన్ (ఆమ్ ఆద్మీ పార్టీ) బి.రఘురామ్(సిపిఎం), ఎర్రయ్య(బిఎస్‌పి), ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనం ప్రారంభం

8లో ▶

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

పశ్చిమాన పాతాళానికి జలం..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు.

తాగునీటి పరిస్థితులపై..

తాగునీటి పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఉన్న జనాభాకు రోజుకు 23,320 క్యూబిక్ మీటర్లు, ఏడాదికి 85,12,644 క్యూబిక్ మీటర్లు అవసరమని తేల్చారు. ఆర్‌డబ్ల్యుఎస్ బోర్‌వెల్స్ 1151 ఉన్నట్లు గుర్తించారు. ఇంకా కుంటలు 12,171, చెక్‌డ్యాంలు 843, పెర్కులేషన్ ట్యాంకులు 254 ఉన్నట్లు గుర్తించారు.

ప్రమాదకరంగా భూగర్భజలాలు

అన్ని మండలాల్లో భూగర్భజలాలు ప్రమాదకరంగా ఉన్నాయి. బోర్లలో నీరు 300 నుంచి 400 అడుగుల్లో ఉన్నట్లు గుర్తించారు. మండలాల వారీగా భూగర్భజలాల పరిస్థితిపై నివేదికలు రూపొందించారు. 35 గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమస్యాత్మకంగా 48 గ్రామాలుండగా.. మధ్యస్థంగా 15 గ్రామాలు, సాధారణంగా 9 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల వారీగా ఒక్కొక్కరికి ఎన్ని లీటర్ల నీరు అవసరం? ఎన్ని లీటర్లు అందిస్తున్నారనే గణాంకాలను నివేదికలో పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయాలపై శాస్త్రవేత్తలు దిశానిర్దేశం
ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్‌అలీ

పశ్చిమాన తీవ్రనీటి కరువుకు కారణాలను అన్ని కోణాల్లో అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు తీసుకోవాల్సిన చర్యలపైనా నివేదించారని ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ సూపరింటెండెంట్ మర్దన్‌అలీ 'ప్రజాశక్తి'కి తెలిపారు. పశ్చిమాన ఉన్న నీటితో పాటు అన్ని రకాల కరువు పరిస్థితుల నుంచి బయటపడాలంటే వెలిగొండ ప్రాజెక్టు ఒక్కటే ప్రత్యామ్నాయమన్నారు. వెలిగొండ నీరు వస్తే భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. తాగునీటి సమస్యతో పాటు సాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయన్నారు.

వైసిపిలో టిక్కెట్ల కుంపట్లు

(మొదటిపేజీ తరువాయి)

బయటకు వచ్చేందుకు సుముఖంగా కనిపించడం లేదు. అక్కడ నుంచి బయటకు రావడం అంటే అక్కడ పరిస్థితి సానుకూలంగా లేదా? అనే చర్చ కూడా నడుస్తోంది. సంతనూతలపాడు ఎమ్మెల్యేనూ మరో స్థానానికి మార్చాలనే చర్చ కూడా అధిష్టానం దృష్టిలో ఉంది. ఎక్కడనేదీ స్పష్టత రావాల్సి ఉంది. ఇక్కడ అభ్యర్థి మార్పు దాదాపుగా ఖాయమంటున్నారు. కనిగిరి, గిద్దలూరు స్థానాలపైనా ఇంకా స్పష్టమైన నిర్ణయం కనిపించడం లేదు.దర్శిలో మాత్రం మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి వ్యూహాత్మకంగా రాజకీయం నడుపుతున్నారు. సిట్టింగు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు టిక్కెట్టుపై ధీమా కనిపించడం లేదు. అక్కడా పలు రకాలుగా విశ్లేషణలున్నాయి. ఒంగోలులో బాలినేనికి తప్ప మిగతా నియోజకవర్గాల్లో స్పష్టంగా ఎవరు పోటీ చేస్తారనే దానిపై పార్టీ వర్గాలకే అంతుచిక్కడం లేదు. ఐప్యాక్ నివేదికలు, సర్వేబృందాల అంచనాలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక చేయాలనే ఆలోచనలో వైసిపి అధినేత సిఎం జగన్ దృఢనిశ్చయంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

ఏసీబీకి చిక్కిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

ఫోన్ పే ద్వారా చెల్లించారు. మిగతా రూ.45 వేలను ఇచ్చేందుకు ఇష్టపడని గోవిందు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు గురువారం మధ్యాహ్నం చుండూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో ఎస్ఐ భరత్‌కుమార్ సిఐ కార్యాలయంలో సమావేశంలో ఉన్నారు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు గోవిందు రూ.45 వేలను రైటర్ రవీంద్రకు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇందులో ఎస్ఐ భరత్, కానిస్టేబుల్ క్రాంతి ప్రమేయం ఉందని రైటర్ చెప్పడంతో ఈ ముగ్గురినీ ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. దాడుల్లో ఏసీబీ డిఎస్‌పి ఎన్.సత్యానందం, సిఐలు అంజిబాబు, సురేష్‌బాబు, మన్మథరావు, రవిబాబు, నాగరాజు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొండపి: కొండపిలోని కామేపల్లి రోడ్డులో ఉన్న సాయి సీతారామ కళ్యాణ మండపంలో వివాహం జరుగుతున్న సాయిబాబా స్కూల్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు, రామదేవిల కుమారుడు వెంకట సుధీర్, గోగినేని నారాయణ కుమార్తె సుప్రియ వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ జి రామయ్య చౌదరి, వసంతరావు, నరసారెడ్డి, జరుగుమల్లి నాయకులు రవీంద్ర, పెదబాబు, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చింతల వెంకటరావు, పోకూరి సుధాకర్, బొద్దులూరి మోహన్‌రావు, విద్యాసాగర్, చిన్నం వీరాస్వామి, దామా మురళి, మండలంలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించేలా చూడాలి

ప్రజాశక్తి-దర్శి: రబీలో సాగు చేసే పంటలలో శనగ, మినుము పంటలకు మేలైన వంగడాలు ఎన్నుకుని రైతులు యాజమాన్య పద్ధతులు అవలంబించే విధంగా అధికారులు, విస్తరణాధి కారులు, వ్యవసాయ శాఖాధికారులు కృషి చేయాలని స్థానిక కేవీకే ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీఎస్ దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక కేవీకేలో వ్యవసాయ శాఖ ఏడీఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన ఏవోలు, ఎంఏఓలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతులు రబీలో సాగు చేసేటప్పుడు మెలకువలు పాటించి చీడపీడలకు వచ్చే పురుగులను నివారించేందుకు వంగడాలు ఎంచుకోవాలని అన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు అవలంబించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ కె బాలాజీ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ ప్రమీలరాణి, డాక్టర్ శివ, ఆదిలక్ష్మి, జాహ్నవితో పాటు మండల వ్యవసాయాధికారులు బాలకృష్ణ నాయక్, ప్రసాద్, రామారావు, ప్రసన్న, వెంకటేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

త్వరలో గ్రామసభలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మరుగుదొడ్డి నిర్మాణం కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో రామచంద్ర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూరు శాతం ఓడిఎఫ్ సాధించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. గతంలో మరుగుదొడ్డి నిర్మించుకొని వారు ఎవరైనా ఉంటే ఆయా సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులకు తమ దరఖాస్తులను అందజేయాలని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మరుగుదొడ్డి నిర్మించుకోని వారిని గుర్తించేందుకు శుక్రవారం అన్ని సచివాలయాల పరిధిలో సచివాలయాల సిబ్బంది గ్రామసభలు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్స్ 1,5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 305/2022

షేక్ రియాజ్ ....వాది
V/s
షేక్ బీబి ....ప్రతివాది

To
షేక్ బీబి, భర్త మహమ్మద్, ముస్లిం, 50సం.రాలు గృహిణి 8వ లైన్, ఇరువురు రోడ్డు, పామూరు (గ్రామం, మండలం) ప్రకాశం జిల్లా గారికి

పై నెంబర్ దావా పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు చేసి ఉన్నారు. గనుక మీ ఆక్షేపణలు ఉన్నచో తేది.27-11-2023న పగలు 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని పరోక్షంగా గాని వాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడునని తెలుసుకొనేది.

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్ //
వాయిదా తేదీ : 27-11-2023

బత్తుల మురళీకృష్ణ,
B.A,L.L.B.
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా
సెల్:9505550557

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఒంగోలు
ఓ.యస్.నెం.9/2021

మధ్యలో :
పడిగపాటి శ్రీనివాసకుమార్ ....వాది
మరియు
వెన్నపూస రామసుబ్బారెడ్డి ....ప్రతివాది

To
ప్రతివాది :
వెన్నపూస రామసుబ్బారెడ్డి, తండ్రి గంగిరెడ్డి, వయస్సు 39 సం.లు, హిందువు, నివాసం - డోరు నెం.3-188, యస్.టి.ఆర్. కాలనీ ఎదురు, కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టువారు ఎన్నిమార్లు కోర్టు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు కోర్టు సమను నిమిత్తం కోర్టు వారి ఆదేశముల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడ మైనది. పైదావా యొక్క తదుపరి వాయిదా తేది 21-11-2023 వున్నందున ఆ రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టులో స్వయంగా గానీ, లాయరు గారి ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది 21-11-2023,
ఉదయం 10:30 ని.లకు. ఇట్లు

పసుపులేటి పవన్ కుమార్,
నన్నేబోయిన ఆంజనేయులు,
వాది తరపు న్యాయవాదులు,
శ్రీ జ్యోతి స్వరూప కాంప్లెక్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు,
సెల్ : 7893432459.

మహారాజశ్రీ ఫ్యామిలీ జడ్జి మరియు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
సి.ఎ.నెం.34/2023

పొమర్తి సందీప్‌భవన్ .... అప్పిలెంట్
వర్సెస్
అనురాధ కోవి .... రెస్పాండెంట్

To
అనురాధ కోవి భర్త పొమర్తి సందీప్ భవన్, నివాసం - ఫ్లాటు నెం.106, లక్ష్మీ రెసిడెన్సీ, సమతానగర్, 2వ వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన క్రిమినల్ అప్పీల్లో కోర్టువారు మీ యొక్క నోటీసు నిమిత్తమై ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీకు జారీకానందున పై కోర్టువారు మీకు పేపరు ప్రకటనద్వారా జారీ చేయించమని ఉత్తర్వులు ఇచ్చినందున మీకు నోటీస్ నిమిత్తము తేది30-11-2023కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10:30 ని.లకు హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన క్రిమినల్ అప్పీలు మీపరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో//
తేది 09.11.2023
ఒంగోలు పొకల వెంకటేశ్వర్లు
అప్పిలెంట్ తరపు న్యాయవాది
ఒంగోలు

CHANGE OF NAME

I BHAGYALAKSHMI W/o KOTAPATI V RAMI REDDY Army service No: 15203442A, Rank NK (DMT) presently residing at Kakarla village & post, Ardhaveedu mandal, Prakasam District, Andhra Pradesh State. Pin"523333, India. I have changed my name from BHAGYA LAKSHMI to KOTAPATI BHAGYALAKSHMI with my Aadhar No : 805827041054. Vide affidavit No: IN-AP38902762577 867V dated:07-11-2023 before Advocate and Notary at Giddalur, Prakasam Dt, A.P State.

నోటీసు

అండర్ ఆర్డర్ 38 రూల్ 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No.927/2022
O.S.No.305/2022

షేక్ రియాజ్ ....పిటీషనర్/వాది
V/s
షేక్ బీబి .... రెస్పాండెంట్/ప్రతివాది

To
షేక్ బీబి, భర్త మహమ్మద్, ముస్లిం, 50సం రాలు గృహిణి 8వ లైన్, ఇరువురు రోడ్డు, పామూరు (గ్రామం, మండలం) ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావా భాకీకి పూచీకత్తు గా ఈ క్రింది షెడ్యూలు దాకా మీ తాలుకు స్థిరాస్తిని హాలు జప్తుచేయగోరి చేయ గోరి పిటీషనర్ పిటీషన్ దాఖలు చేసియున్నారు.గనుక మీఆక్షేపణలు ఉన్నచో తేది.27-11-2023న పగలు 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని , వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకోనేది. లేనిచో ఎక్స్‌పార్టీగా తీర్మా నించబడునని తెలుసుకొనేది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, కనిగిరి సబ్. డి పామూరు మండలం నుచ్చు పొద పంచాయతీ ఏరియాలోని చిలకపాడు గ్రామములో పొడి నేల భూమి సర్వే నెం.86 సబ్ డివిజన్ అనంతరం పట్టా నెం.**665 AC.2.40** సెంట్లు పూర్తి విస్తరణం సమిష్టిలో విస్తీర్ణం **0.28** సెంట్ల భూమికి హద్దులు

తూర్పు : సర్వే నెం.86 భూమి
దక్షణం : షేక్ మౌలాలి అమ్మిన భూమి (విక్రయించిన)
పడమర : బండబాట (cart track)
ఉత్తరం : ఆవుల వెంకటసుబ్బయ్య విక్రయించిన భూమి

పై హద్దులలో విస్తీర్ణం 0.28 సెంట్లు లేక 0.113 హెక్టార్ గల భూమి సర్వఈజ్‌మెంట్ హక్కులు గాను

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)
వాయిదా తేదీ : 27.11.2023

బత్తుల మురళీకృష్ణ,
B.A,L L B.
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా
సెల్:9505550557

COURT NOTICE
IN THE COURT OF FAMILY JUDGE (VIII-ADDE. D. J.): ONGOLE
I.A. 186/2023 & I.A. 187/2023 in O.S. 59/2018

Neelam Venkateswarlu, (Died) & others .....Petitioners/ Plaintiffs.
Vs.
Nalamalapu Subba Reddy & others .....Respadents/Defendants

To
1.Nalamalapu Subba Reddy, S/o. Venkateswara Reddy, Guravareddi Palem, S.N. Padu Mandal.
2. Chinnapureddi Srinivasulu, S/o. Kotilingam, Ayyapuraju Palem, Chimakurthy Mandal.
3.Kothapalli KoteswaraRao,S/o.Pitchaiah.
4.Kothapalli Pitchaiah,S/o.KoteswaraRao,
5. Kothapalli Murali, S/o. Koteswara Rao.
6. Kothapalli Bala Koteswara Rao, S/o. Pitchaiah.
7. Kothapalli Pitchaiah, S/o. Bala Koteswara Rao.
8. Kothapalli Venkata Rao, S/o. Bala Koteswara Rao.
9. Kothapalli Venkata Swamy alias Sambaiah, S/o. Subbaiah.
10. Kothapalli Venkata Rao, S/o. Venkataswamy.
11. Kothapalli Anil Kumar, S/o. Venkataswamy.
12. Kothapalli Subba Rao, S/o. Naraiah.
13. Kothapalli Venkateswarlu. S/o. Narayana.
14. Kothapalli Anjaneyulu, S/o. Ankamaiah.
15. Kothapalli Pitchaiah, S/o. Ankaiah..
16. Pamidimalla Koteswaramma, W/o. Papa Rao.
3 to 16: R/o. Old Gangavaram, S.N.Padu (V), Post, & Mandal, Prakasam District.

Whereas the above named petitioners has made petitions to the above named court for the relief claimed in their favour and the said petitions posted for your appearance and objections on 16-11-2023. Hence if any objections that you have, are hereby directed to appear at 10.30 A.M. to state before the Hon'ble Court. Or else the matters will be decided in your absence expartely.

Place: Ongole,
Date: 9-11-2023.
// BY ORDER OF COURT //.
DEVARAPALLI SUBBA REDDY,
METTA VENKA REDDY,
Advocates for Petitioners/Plffs. Ongole

COURT NOTICE
IN THE COURT OF FAMILY JUDGE (VIII-ADDE. D. J.): ONGOLE
I.A. 184/2023 & I.A. 185/2023 in O.S. 58/2018

Thanneeru kotamma (Died) & others ..Petitioners/ Plaintiffs.
V/s
Nalamalapu Subba Reddy & others .....Respdts/Defendants

To
1.Nalamalapu Subba Reddy, S/o. Venkateswara Reddy, Guravareddi Palem, S.N. Padu Mandal.
2.Chinnapureddi Srinivasulu, S/o. Kotilingam, Ayyapuraju Palem, Chimakurthy Mandal.
3.Kothapalli Koteswara Rao,S/o.Pitchaiah
4.Kothapalli Pitchaiah,S/o.KoteswaraRao,
5.Kothapalli Murali, S/o.Koteswara Rao.
6. Kothapalli Bala Koteswara Rao, S/o. Pitchaiah.
7. Kothapalli Pitchaiah, S/o. Bala Koteswara Rao.
8. Kothapalli Venkata Rao, S/o. Bala Koteswara Rao.
9. Kothapalli Venkata Swamy alias Sambaiah, S/o. Subbaiah.
10. Kothapalli Venkata Rao, S/o. Venkataswamy.
11. Kothapalli Anil Kumar, S/o. Venkataswamy.
12. Kothapalli Subba Rao, S/o. Naraiah.
13. Kothapalli Venkateswarlu. S/o. Narayana.
14. Kothapalli Anjaneyulu, S/o. Ankamaiah.
15. Kothapalli Pitchaiah, S/o. Ankaiah..
16. Pamidimalla Koteswaramma, W/o. Papa Rao.
3 to 16: R/o. Old Gangavaram, S.N.Padu (V), Post, & Mandal, Prakasam District.

Whereas the above named petitioners has made petitions to the above named court for the relief claimed in their favour and the said petitions posted for your appearance and objections on 16-11-2023. Hence if any objections that you have, are hereby directed to appear at 10.30 A.M. to state before the Hon'ble Court. Or else the matters will be decided in your absence expartely.

Place: Ongole,
Date: 9-11-2023.
// BY ORDER OF COURT //.
DEVARAPALLI SUBBA REDDY,
METTA VENKA REDDY,
Advocates for Petitioners/Plffs. Ongole

ప్రజాశక్తి 3
శుక్రవారం 10 నవంబర్ 2023

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గిద్దలూరు

అణగారిన వర్గాల అభ్యున్నతి, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా నగరపంచాయతీ పరిధిలోని గణేష్ నగర్ సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాలతో రూపొందించిన బోర్డును గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని కొనియాడారు. సంక్షేమ పాలన కోసం జగన్‌ను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి రామకష్ణ, కౌన్సిలర్లు మానం బాలిరెడ్డి, లోక్కు రమేష్, వైసిపి నాయకులు గర్రె సుబ్బారావు, కాత నరసింహారెడ్డి, నంద్యాల బాలు యాదవ్, షేక్ మస్తాన్ వలి, షేక్ గఫుర్, పాలకవీటి బాలచెన్నయ్య పాల్గొన్నారు **తర్లుపాడు :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందరు నాగార్జున రెడ్డి తెలిపారు. తర్లుపాడు సచివాలయం వద్ద రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు సిఎం కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను వివరించారు. ఈ తర్లపాడు సచివాలయం పరిధిలో 1,590 మంది లబ్ధిదారులకు 8,411 పథకాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచి పల్లెపోగు వరాలు, ఎంపిపి అంకమ్మ, మండల కో ఆప్షన్ మెంబర్ అక్బర్ ఆలీ, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు డి. పెద్దమస్తాన్, వైసిపి యూత్ నాయకుడు కలువ రామాంజనేయరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కె. సత్యనారాయణ రెడ్డి, తిరుమల అంజయ్య, వెన్నా పెద్ద సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. **కొత్తపట్నం :** పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ మండల కన్వీనర్ ఆళ్ల రవీంద్రర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సుజాత, మండల స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య,గ్రామ సర్పంచి శ్రావణి, ఎపిఎం


గిద్దలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

తర్లుపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

రజియా సుల్తానా బేగం, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు. **పుల్లలచెరువు :** జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసిపి మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి తెలిపారు. పుల్లలచెరువు–1 సచివాలయం వద్ద రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఎంపిడిఒ మరియదాసు అధ్యక్షత వహించారు. సభలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఒకటో సచివాలయం పరిధిలో రూ.27,98, 66 297 విలువైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల వెంకటయ్య, జడ్‌పిటిసి వాగ్యా నాయక్, సచివాలయ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకుడు కొర్లకుంట రఘు పాల్గొన్నారు. **కొండపి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి వాలంటీర్‌పై ఉందని వైస్ ఎంపిపి రావులపల్లి కోటరాజు, వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య తెలిపారు. కొండపిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంబంధించిన బ్రోచర్లను వాలంటీర్లకు మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ అందజేశారు. అనంతరం వైసిపి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రమణమూర్తి, ఇఒఆర్‌డి వేణు, గొట్టిపాటి మురళి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** : సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించుకుందామని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. యర్రగొండపాలెం –1 సచివాలయం వద్ద రాష్ట్రానికి జగనన్నే మళ్లీ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్ అధ్యక్షత వహించారు. సభలో ఎంపిపి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ఒకటో సచివాలయం పరిధిలో రూ. 16,45,26, 400 అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందినట్లు చెప్పారు. అనంతరం జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ వలి, వెంకటేశ్వరరెడ్డి, రాములు నాయక్, చెన్నకేశవులు, జబివుల్లా, సుగ్రీవు చిన్న మస్తాన్‌రావు, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కోకన్వీనర్ షేక్ ఖాసింబాషా పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** పెద్దదోర్నాల–1 సచివాలయం వద్ద రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపిడిఒ నాసర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ఈ సందర్భంగా పెద్దదోర్నాల సర్పంచి చిత్తూరి హారిక మాట్లాడుతూ పెద్దదోర్నాల–1 సచివాలయ పరిధిలో రూ. 19,90,10, 000 విలువైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయన్నారు.. అనంతరం వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకుడు అబ్దుల్ మజీద్, ఉప సర్పంచి రసూల్, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, పర్చూరి సీతారామయ్య, ఒంటేరు నాగేంద్ర మాట్లాడారు. నటరాజ్ సెంటర్‌లో వైసిపి జెండాను ఆవిష్కరించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. సహపక్తి భోజనం చేశారు. రాత్రికి పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పొదిలి :** పొదిలి–4 సచివాయలం, తళ్లమళ్ల గ్రామంలో రాష్ట్రానికి జగనే కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరక్టర్ కెవి.రమణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, వైసిపి నగర పంచాయతీ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం మాట్లాడారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఎ శ్రీకృష్ణ, వైసిపి నాయకులు కొండ్రగుంట సుబ్బారావు, ఎస్‌కె.మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

యర్రగొండపాలెం : షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనకై ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లాలోని మాదిగలు వేలాదిగా తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి మాదిగ పిలుపునిస్తున్నాం. స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ జరగకపోతే మాదిగ జాతి వందేళ్లు మరింత పేదరికంలోకి నెట్టివేయ బడుతుం దన్నారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు పందిటి కాశీరావు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ గర్నెపూడి వినయ్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు చేదూరి సుబ్బయ్య మాదిగ, దోర్నాల మండల నాయకుడు సింగబూసి మాదిగ, మార్కాపురం నాయకుడుపోలయ్య మాదిగ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తనిఖీ

దర్శి : దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అంజిరెడ్డి తెలిపారు. దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల అధ్యాపక బృందానికిఇ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్‌వి. రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూముల ఆక్రమణకు యత్నం

అడ్డుకున్న పోలీస్, రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించారు. వారి ప్రయత్నాలను రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం అడ్డుకుంది. పొదిలి పట్టణంలోని కాటూరివారిపాలెం – పొదిలి గ్రామాల మధ్యలో సుమారు 250 ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూములు ఉన్నాయి. ఒంగోలు–పొదిలి ప్రధాన రహదారికి ఇరువైపులా సర్వే నెంబరు 820, 885, 888, 888–1, 888–4, 889–1లో ఈ భూములు ఉన్నాయి. ఈ భూముల విలువ సుమారు విలువ సుమారు రూ.700 కోట్లు ఉంటుందని అంచనా. ఈ భూముల మధ్యలో నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే మార్గం నిర్మాణంలో ఉంది. ఈ పాటికే ప్రధాన రహదారికి ఇరువైపులా కొందరు రాగి సంగటి హోటళ్ల పేరుతో ఆక్రమణలకు తెరతీశారు. ఈ క్రమంలో వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని కాపాడాలని కోరుతూ వక్ఫ్ బోర్డు సభ్యులు, ముస్లిం పెద్దలు హైకోర్టు ఆశ్రయించారు. ఆక్రమణలు తొలగించాలని అప్పట్లో కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ రెవెన్యూ, పోలీస్, నగర పంచాయతీ అధికారులు స్పందించలేదు. దీంతో ఈ భూములపై ముస్లిం నాయకులతో పాటు అధికార పార్టీ నేతల కన్ను పడింది. కోర్టు ఉత్తర్వులే అమలు కాకపోతే ఆక్రమించుకుంటే ఎవరేం చేస్తారనే ధీమాతో గత కొద్ది రోజులుగా కొందరు భూముల ఆక్రమణకు ప్రయత్నాలు ప్రారంభించారు. గురువారం ఉదయం నుంచి చిల్ల కర్రలు పాతి, తెల్ల సున్నం పోసి, హద్దులు వేసుకుని ఎవరికి వారు ప్లాట్లు ఏర్పాటు చేసుకోవడంతో ఆక్రమణ బాగోతం ఒక్కసారిగా భగ్గుమంది. ఈ విషయంపై వక్ఫ్ కమిటీ సభ్యులు కొందరు తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు. జిల్లా వక్ఫ్ బోర్డు అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ సునిల్‌కన్నా ఆధ్వర్యంలో తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డి, సిఐ కెవి.రాఘువేంద్ర, ఎస్ఐ వెంకట సైదులు, నగర పంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారి ఆక్రమణకు గురైన స్థలాలను పరిశీలించారు. వక్ఫ్‌బోర్డు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. దీంతో ఆక్రమణదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం తహశీల్దారు ఆదేశాలతో పోలీస్, నగర పంచాయతీ సిబ్బంది భూముల్లోని ఏర్పాటు చేసిన కర్రలు, ఇతర సామగ్రిని తొలగించారు.

వక్ఫ్‌బోర్డు భూముల్లో కర్రలు పాతుతున్న ఆక్రమణదారులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-రేపల్లె

బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన రేపల్లె పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... రేపల్లె పట్టణంలోని 26వ వార్డుకు చెందిన పకీర్ అహ్మద్ (59) ఆక్వా కంపెనీలో పనులు ముగించుకొని బైకుపై ఇంటికి వస్తున్నాడు. రేపల్లె పట్టణంలోని నిజాంపట్నం రోడ్డు మసీదు వద్దకు వచ్చే సరికి బైకును లారీ ఢీకొంది. పకీర్ అహ్మద్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఎస్ఐ హరిబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతిచెందిన పకీర్ అహ్మద్

నివాళులర్పిస్తున్న ఎస్ఐ ఖాదర్ బాషా

అనారోగ్యంతో మహిళా పోలీస్ మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం పొందూరు గ్రామానికి చెందిన పసుమర్తి అరుణ కొణిజేడు గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వర్తిస్తుంది. అనారోగ్యంతో అరుణ గురువారం మృతి చెందింది.ఈ విషయం గురించి తెలుసుకున్న టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా, పోలీసు, షేక్ చాంద్ బాషా, ఏడుకొండలు, మహిళా పోలీసులు, గ్రామస్తులు అరుణ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

వాగులో కొట్టుకుపోయి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలపరిధిలోని పోలూరి గ్రామానికి చెందిన పల్లపాటి శ్యాం (47) పోలూరి వాగులో కొట్టుకు పోయి గురువారం మృతి చెందాడు. మృతుడు జాగర్లమూడి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తూ పోలూరి వాగు చప్టా దాటుతున్న క్రమంలో నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు శ్యాం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.చివరకూ శ్యాం మృతదేహాన్ని గుర్తించి ఒడ్డుకు చేర్చారు. పోస్టు మార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఎస్ఐ నాగ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మృతిచెందిన శ్యాం

మెప్మా అర్బన్ మార్కెట్‌కు స్పందన

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

మహిళలకు సుస్థిర ఆదాయం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులపాటు మెప్మా అర్బన్ మార్కెట్‌లో స్వయం సహాయక సంఘాలలోని మహిళలు తయారు చేసిన వస్తువులను బహిరంగంగా అమ్ముకునేందుకు లైవ్లీహుడ్ యాక్టివిటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కొండయ్య తెలిపారు. స్థానిక అర్బన్ మార్కెట్ ప్రాంతంలో మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఓపెన్ స్టాల్స్‌ను గురువారం ఆయన పరిశీలించారు. వివిధ ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎఒ, డిపిఎం, సిఒలు, సిఎల్‌ఆర్‌పిలు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం గ్రామంలో ఈనెల 15న సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రూపొందించిన ప్రజా ప్రణాళికలోని అంశాలను, బహిరంగ సభకు తరలిరావాలని కోరుతూ ఏర్పాటు చేసిన భారీ హోర్డింగును సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. అనేక మంది

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

చదువుకున్నవారికి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించడం పేద ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. రాబోయే రోజుల్లో 200రోజుల పని దినాలు కల్పించి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. బిజెపికి మద్దతిస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలను ఓడించి వామపక్ష పార్టీలను బలపరచాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సర్పంచ్ టి కృష్ణమోహన్, సిపిఎం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, వాగోలు ఏసు, టి చిట్టిబాబు, దాసు, వి రమేష్ పాల్గొన్నారు.

ఇంకొల్లులో ర్యాలి నిర్వహిస్తున్న పంచాయితీ కార్మికులు

పంచాయతీ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గత నాలుగు రోజుల నుండి ఇంకొల్లు పంచాయతి కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిఐటియు నాయకులు గురువారం మద్దతు ప్రకటించారు. ప్రధాన వీధుల్లో నిరసన ప్రదర్శన చేశారు. గత 3నెలల నుండి ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో సభ నిర్వహించారు. అధికారులు, నాయకులు ఎవ్వరూ తమ గోడు పట్టించుకోవటం లేదని పంచాయతి కార్మీకులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పర్చూరు నియోజకవర్గ నాయకులు జి ప్రతాప్ కుమార్, ఇంకొల్లు నాయకులు నాగండ్ల వెంకట్రావు, పంచాయతి కార్మీకులు రంగారావు, శ్యాం, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో మోపిదేవికి ఆశీర్వాదం

వైభవంగా ఆలయ ప్రతిష్ట

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పోటుమేరక గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా శాస్త్రయుక్తంగా గురువారం నిర్వహించారు. సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా చేశారు. ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రతిష్ఠ పూజల్లో సర్పంచ్ కాగితాల హనుమ ప్రసాద్, వైసిపి సర్పంచుల సంఘం అధ్యక్షులు మండలి అంజయ్య, వైసీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, మాజీ ఎంపీపీ భాను కోటి పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

చట్టాలపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రేపల్లె

మారుతున్న సమాజానికి అనుగుణంగా సుప్రీంకోర్టు, హైకోర్టు చేస్తున్న చట్టాలను మహిళలు తెలుసుకొని తమ హక్కులు కాపాడుకోవాలని న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దిశ యాప్ గురించి మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు సంబంధించిన ఫోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు, వరకట్న నిషేధం, వరకట్న వేధింపులు, భూతగాదాలు, బాలకార్మిక నిర్మూలన వ్యవస్థ, ఫోక్సో తదితర చట్టాలపై అవ గాహన కల్పించారు. చట్టాలను తెసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్ జగదీష్ కుమార్ అన్నారు. న్యాయసేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది కె శ్రీనివాసరావు, డిఎస్ హరికుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా గొట్టిపాటి జన్మదిన వేడుకలు

అద్దంకిలో ఎంఎల్ఎ గొట్టిపాటి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బలిజపాలెం, టిడిపి నాయకులు టిడిపి కార్యాలయాలలో పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పట్టణంలో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పుట్టినరోజు వేడుకలను ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

సంతమాగులూరులో గొట్టిపాటి పుట్టినరోజు వేడుకలు

సంతమాగులూరు : మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్ సమీపంలోని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో టిడిపి మండల అధ్యక్షులు గాడిపర్తి వెంకటరావు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధూపాటి ఏసోబు, పెరుమాళ్ళ వీరయ్య, పసుపులేటి కోటేశ్వరరావు, కొనికి శ్రీనివాసరావు, మురళి, కామాను శ్రీనివాసరావు, జిర్రా బాబూరావు పాల్గొన్నారు.

పంగులూరు : అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పంగులూరులో కేక్ కట్ చేసి గొట్టిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు రావుల రమేష్ బాబు, పంగులూరు అధ్యక్షుడు బాచిన త్రివేణిబాబు, కుర్రా వెంకటరావు, వడ్డెంపూడి శ్రీకాంత్, చిలుకూరి నాగేశ్వరరావు, పొద వీరాంజనేయులు పాల్గొన్నారు. ముప్పవరంలో రవికుమార్ జన్మదిన సందర్భంగా పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. అయ్యప్ప, శివ దీక్షపరులు అందరికీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, గరిమిడి జగన్మోహన్‌రావు, ఇంటూరి రామకృష్ణ, అధ్యక్షుడు రౌతు వీరాంజనేయులు, యార్లగడ్డ సాంబయ్య, అల్లమనేని బ్రహ్మానందస్వామి పాల్గొన్నారు.

మేదరమెట్ల : ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బొడ్రాయి సెంటర్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత బొడ్రాయికి పూజలు చేశారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నే రామారావు గొట్టిపాటి జన్మదిన కేకును కట్ చేశారు. అక్కడకు చేరిన అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మెదరమెట్ల శ్రీనివాసరావు, చెన్నూపాటి హరిబాబు, మంద నాగేశ్వరరావు, శేషయ్య, అరవింద్, కోటేశ్వరరావు, మంద ఆమోసు పాల్గొన్నారు.

పంగులూరులో గొట్టిపాటి పుట్టినరోజు వేడుకలు

సమావేశంలో ఆయుర్వేద డాక్టర్ కృష్ణకుమార్

ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యం

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణ కుమార్

ప్రజాశక్తి - పంగులూరు

ప్రాచీన ఆయుర్వేద వైద్యం ఉపయోగించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఔషధ మొక్కల పెంపకాన్ని అందరూ ప్రోత్సహించాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణ కుమార్ అన్నారు. 8వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఉత్తర్వులు మేరకు ధన్వంతరి జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. మన పరిసరాల్లో పెరుగుతున్న అనేక మొక్కలను గురించి మనకు తెలియదని అన్నారు. ఆ మొక్కల యొక్క ఉపయోగాలను తెలుసుకుంటే వాటి ద్వారా మనం ఎంతో ఆరోగ్యాన్ని పెంచుకునే అవకాశం ఉందని అన్నారు. ఔషధ మొక్కలను పెంచడం ద్వారా మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఉంటుందని అన్నారు. తక్కువ ఖర్చుతో ఇబ్బంది లేకుండా వైద్యం చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు ఆయుర్వేద వైద్యం పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని కోరారు. స్థానిక ఆయుర్వేద హాస్పటల్ ద్వారా వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా ఆయుర్వేద మందులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆయుర్వేద వైద్యం పట్ల మంచి అవగాహన పెంచుకోవాలని కోరారు. పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బాలరాజేశ్వరి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ముఠా కార్మికులకు చట్టాలు వర్తింపజేయాలి

ప్రజాశక్తి - రేపల్లె

దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 27, 28తేదీల్లో విజయవాడలో జరుగుతున్న మహాపడావ్ ధర్నాలో కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రైస్ మిల్ ముఠా వర్కర్స్, డ్రైవర్స్ యూనియన్ సమావేశం యు సుబ్బారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మణిలాల్ మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న ముఠావర్కర్లు, డ్రైవర్స్‌కు కార్మిక చట్టాలు అమలు కావడం లేదని అన్నారు. అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ఐడి కార్డ్, పనిభద్రత అమలు చేయాలని కోరారు. రైస్ మిల్

సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్

ముఠావర్కర్ల కూలి రేట్లు పెరుగుతున్న ధరలకు తగ్గట్లు పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ది రేపల్లె తాలూకా రైస్ మిల్ యూనియన్ ముఠా వర్కర్స్, డ్రైవర్స్ యూనియన్ కె మాణిక్యరావు, మస్తాన్, కె శ్రీనివాసరావు, బి ఏడుకొండలు, వి శంకర్రావు పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్‌పి జిందాల్

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - వేటపాలెం

పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్ గంగా వసంతికి ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా గురువారం బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. విద్యార్థినిని ఎస్పి అభినందించారు.

నేడు జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. అద్దంకి పట్టణంలోని నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయంస్పందన కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - అద్దంకి

ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఏపీఎస్ ఆర్టీసీ నేడు సాయంత్రం 4గంటల నుండి 5గంటల మధ్యలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. సమస్యలను 9959225697 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులపై చర్చ

ప్రజాశక్తి - పర్చూరు

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి మేకా ఆనంద కుమారి అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో అమలు పరుస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వివిధ శాఖల్లో జరిగిన పనులను అధికారులు వివరించారు. కార్యక్రమంలో తహశీల్దారు సంధ్యశ్రీ, ఎంపిడిఓ ప్రద్యుమ్నకుమార్, అధికారులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
శుక్రవారం 10 నవంబర్ 2023

నిలిచిన సాగర్ జలాల సరఫరా

తాగునీటి సమస్యతో ప్రజలకు తప్పని ఇక్కట్లు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగర్ జలాల సరఫరా గురువారం నిలిచిపోయింది. దీంతో కనిగిరి పట్టణంతో పాటు గ్రామాలలోని ప్రజలకు నీటి కష్టాలు తప్పలేదు. కనిగిరి పట్టణంలోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద కేవలం రెండు కుళాయిల ద్వారా బిందెడు నీటి కోసం పట్టణ ప్రజలు బారులు తీరారు. గంటల తరబడి నీటి కోసం నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో రిక్షాలు, ఆటోల ద్వారా వచ్చే నీటిని ప్రజలు కొనుగోలు చేస్తుండగా సాగర్ జలాల నిలిచిన కారణంగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పొనుగోడు మార్గంలో గల నీటి శుద్ధి కేంద్రం వద్ద విద్యుత్ సమస్య తలెత్తునందున ప్రజలకు నీటి అవస్థలు తప్పలేదు. తరచూ సాగర్ జలాల సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణ ప్రజల పరిస్థితి ఇలా ఉంటే ఇక గ్రామాలలోని ప్రజల పరిస్థితి మరీ దారుణం. నీటి సమస్యపై అధికారులు, పాలకులు ప్రత్యేక దృష్టి సారించని కారణంగానే నీటి సమస్య తలెత్తుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

బిందెడు నీటి కోసం బారుల తీరిన పట్టణ ప్రజలు

బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ జమీఉల్లా

శింగరాయకొండలో 'వై నీడ్ జగన్'

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం వన్‌లో గురువారం సాయంత్రం వై నీడ్ ఏపీ జగన్ అనే కార్యక్రమం మీద గ్రామ సభ ప్రారంభించారు. మండల అభివృద్ధి అధికారి షేక్ జమీ ఉల్లా హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా సచివాలయం వన్ లో ఇప్పటివరకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు. ప్రతి పథకానికి సంబంధించి సచివాలయ సిబ్బంది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ షకీల, శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ పాముర్తి మాధవరావు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ సలీమ్‌బాషా, ఎంపీటీసీలు ఎస్కే షకీలా, సోమిశెట్టి వాసవి దేవి, సర్పంచ్ తాటీపర్తి వనజ, నోడల్ ఆఫీసర్ సుధాకర్ ఏపీవో సుధాకర్ ఏపీఎం జయరాజ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమమా..వైసీపీ కార్యక్రమమా..

సచివాలయాల్లో జరుగుతున్న వై నీడ్ ఏపీ జగన్ అనే కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమా లేక వైసీపీ కార్యక్రమమా అనేది అక్కడికి వచ్చిన జనాలకి అర్థం కాని ప్రశ్నగా మారింది.

జనం అంతంత మాత్రమే..

శింగరాయకొండ సచివాలయం-1లో ఏర్పాటు చేసిన వై నీడ్ ఏపీ జగన్ గ్రామ సభకు జనం అంతంతో మాత్రమే వచ్చారు. గత రెండు మూడు రోజుల నుంచి గ్రామసభ ఉందని ఊరంతా వివరించి చెప్పినా జనం కరువయ్యారు. అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజలు భారీ ఎత్తున రావాలని సూచించినా అతి తక్కువ సంఖ్యలోనే జనం రావడం కనిపించింది.

హార్మోనియం కళాకారుడు వెంకట కోటిని సత్కరిస్తున్న కళాకారులు

డి.వి.సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్ర తాన్‌సేన్, కలియుగ హరిశ్చంద్రుడు కీర్తిశేషులు డి.వి.సుబ్బారావు అని పలువురు వక్తలు కొనియాడారు. డి.వి. సుబ్బారావు 34వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీ వీరాంజనేయ నాట్యమండలి ఆధ్వర్యంలో స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత డివి సుబ్బారావు విగ్రహానికి రంగస్థల కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డివి సుబ్బారావు పద్యం నేటికీ పల్లెటూళ్లలో మారుమోగుతూ ఉంటుందని, కళాకారుడికి మరణం లేదు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ హార్మోనియం కళాకారులు శ్రీ వెంకట కోటిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకులుగా మాకా ఆంజనేయులు, ద్వారం లక్ష్మారెడ్డి వ్యవహరించారు. సభలో జిల్లా రంగభూమి అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, రామానాట్యమండలి అధ్యక్షులు యం.శాంతరావు, ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారులు ఐక్యవేదిక అధ్యక్షులు వాకా సంజీవరెడ్డి, శ్రీకృష్ణ దేవరాయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, జయరావు, పొదిలి బాల గురవయ్య, వేణు మాస్టర్, నూక తోటి శరత్, ధేనవకొండ సుబ్బయ్య పాల్గొన్నారు.

మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాణిక్యవరప్రసాద్

రజక మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీరాల

నాగార్జున యూనివర్సిటీలోరాజకీయ పార్టీలకు అతీతంగా నవంబరు 26న జరిగే రజక ఆత్మ గౌరవ మహాసభను విజయవంతం చేయాలని రజక ఐక్యవేదిక నాయకులు పాతపాటి అంజిబాబు అన్నారు. మహాసభకు మద్దతుగా గురువారం మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ పోస్టర్ ఆవిష్కరించారు. రజకుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. మహాసభలో రజకులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పైడాల సాంబశివరావు, కర్నూలు నాగరాజు,దాసరి తిరుపతిరావు, దార్లపాటి భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య

ప్రజాశక్తి-నిజాంపట్నం

ప్రజల సంక్షేమం, అభివృద్ధి సీఎం వైఎస్.జగన్‌తోనే సాధ్యమని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. గురువారం మండలంలోని నిజాంపట్నం-1 సచివాలయం వద్ద నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి.?' అనే కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా వారు హాజరై ప్రారంభించారు. తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన నగదు వివరాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని చెప్పారు. సంక్షేమంతోనే అభివృద్ధి అని సీఎం జగన్ నిరూపించారని చెప్పారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సీఎం జగన్ పారదర్శక పాలన అందించారని చెప్పారు. మేనిఫెస్టోలోని 99.5శాతం హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి సుపరిపాలన అందించారని కొనియాడారు. రాబోయే ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్‌ను మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, మారక శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి వెంకట్రావు, నిజాంపట్నం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె. గౌరీ శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చీరాల

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం అందిస్తోందని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. చీరాల మున్సిపాలిటీ పరిధి క్లస్టర్-1 మరియమ్మపేటలో సచివాలయం పరిధిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు ప్రజలకు అందిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం, సచివాలయం పరిధిలో మార్కెట్ సెంటర్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, జెసిఎస్ పట్టణ ఇన్‌ఛార్జీలు దాసరి రామకృష్ణ, కోలా శివ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల అనిల్, గోలి స్వాతి, కలవకూరి యానాదిరావు, షేక్ కబీర్, సల్లూరి అనిల్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, యాతం మేరీబాబు, షేక్ సుభాని, షేక్ రియాజు, వాసిమల్ల వాసు, చిలుకోటి శ్రీను, తలకాయల సుధీర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైసీపీ నేతల పరామర్శ

ప్రజాశక్తి-చీరాల

విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో చీరాల మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు ఉజిలిపేటకు చెందిన మొటాని కుమారి, ఆమె మనవడు మతి చెందిన విషయం తెలిసిందే. మతురాలి కుటుంబ సభ్యులను గురువారం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షుడు కొండ్రు బాబ్జీ, డిపో మేనేజర్ శ్యామల, పలువురు వైసిపి నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన వారికి ప్రభుత్వం తరపు నుంచి అందవలసిన సహాయసహకారాలు వారి కుటుంబసభ్యులకు చెందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కంపా అరుణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, 29వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్, 3వ వార్డ్ కౌన్సిలర్ కలవకూరి యానాదిరావు, కోడూరి శివప్రసాద్‌రెడ్డి, చిలుకోటి శ్రీనివాసరావు, సుధీర్ భూషణం పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న జంజనం శ్రీనివాసరావు


థామస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బిల్లా చెన్నయ్య

మాలమహానాడు జిల్లా అధ్యక్షునిగా థామస్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షునిగా మక్కెన థామస్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య జిల్లా కొత్త అధ్యక్షునిగా మక్కెన థామస్‌ను ప్రకటించారు. సంఘం కండువా కప్పి జిల్లా బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అనంతరం బిళ్ళా చెన్నయ్య మాట్లాడుతూ సమాజం పట్ల అనుభవం, ఎంఎంఆర్ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలు, విద్యార్థులకు ఎనలేని సేవలందించిన థామస్ జిల్లా అధ్యక్ష పదవికి న్యాయం చేయగలరని ఈ బాధ్యతలను అప్పగించామన్నారు. మాలల అభివృద్ధే కాకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంఘం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్త జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మాలమహానాడు జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. మక్కెన థామస్‌కు సంఘం సభ్యులు, మిత్రులు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాలేటి కోటేశ్వరావు, దుడ్డు జీవన్, జబ్బర్, శ్రీనివాసరావు, ఫిలిప్, బ్రహ్మం, సుదర్శి రాము, పాపిరెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ఎంపిడిఒకు రాజీనామా పత్రం అందజేస్తున్న సర్పంచి లక్ష్మి

వెల్లటూరు సర్పంచి లక్ష్మీ రాజీనామా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మంత్రి మేరుగ నాగార్జన స్వగ్రామమైన మండలంలోని వెల్లటూరు పంచాయతీ సర్పంచ్ చోటూరు లక్ష్మి గురువారం తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఒ గుమ్మ చంద్రశేఖరకు అందజేశారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం గ్రామంలో ఎలాంటి ఎన్నికలు జరగకుండా ఇరు పార్టీల ఒప్పందం ప్రకారం ఏకగ్రీవం చేసుకున్నారు. దీనిలో భాగంగా తొలి విడతగా చౌటూరి లక్ష్మి సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. రెండవ విడత ప్రస్తుతం ఉపసర్పంచ్ బొజ్జ రవికుమార్ కొనసాగే విధంగా ఆనాడు ఒప్పందం కుదిరింది. ఈ గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ అమలు కావడంతో ఎన్నికలు జరిగితే ఇరు వర్గాలకు అధిక ఖర్చులు అయ్యే అవకాశం ఉన్నందున అప్పట్లో గ్రామ పెద్దలు ఒప్పందం చేసుకుని రాజీమార్గం కుదిర్చారు. దీనిలో భాగంగా చౌటుర లక్ష్మి రాజీనామా పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. కాగా ఈ రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు ఎంపీడీఒ తెలిపారు. ప్రస్తుతం ఉసర్పంచ్‌కి సర్పంచి బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా సర్పంచ్ ఎన్నిక ప్రజల ఓట్లతో గెలుపొందాల్సి ఉన్నందున ఉన్నతాధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల ద్వారా సర్పంచిని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజీనామా పత్రం అందించిన వారిలో చౌటూరి రవీంద్రబాబు, వైసిపి నాయకులు గుంటూరు సునీల్, కార్యదర్శి రామ్ కుమార్ ఉన్నారు.

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంసీఏ నిరంతరం కృషి చేస్తుందని ఎంసీఏ ఎడ్యుకేషనల్ సెక్రటరీ సాయిప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (ఎంసీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న వేడుకల్లో భాగంగా గురువారం పట్టణంలోని శ్రీ గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎంసీఏ ఎడ్యుకేషనల్ సెక్రటరీ సాయిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు మూడు విభాగాలలో నిర్వహించామని అన్నారు. 1నుంచి 5వ తరగతి విద్యార్థులను సబ్ జూనియర్‌సగా పరగణించి వారికి నచ్చిన అంశంలో, 6, 7, 8 తరగతులు జూనియర్స్‌గా పరగణించి పల్లెవాతావరణం అంశంపై, 9, 10 తరగతులను సీనియర్స్‌గా పరిగణించి వీరికి ప్రపంచశాంతి అంశాలపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని అన్నారు. 14న మధ్యాహ్నం సోలో, గ్రూపు విభాగాలలో శాస్త్రీయ, జానపద, అభ్యుదయ, దేశభక్తి నృత్య పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో విజేతలకు వేడుకల్లో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంసీఏ సభ్యులు సజ్జా లోకేశ్వరరావు, కెవి సుబ్బారావు, కె రాజగోపాలప్రసాద్, వి లక్ష్మీనారాయణ, బ్రహ్మం, వేజళ్ల చక్రపాణి పాల్గొన్నారు.

15న మండల సమావేశం

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 15న బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్లో జరుగుతుందని ఎంపీడీఒ రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో జరిగిన పనుల వివరాలతో హాజరు కావాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటిసి హాజరు కావాలని కోరారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

ప్రజాశక్తి - కొల్లూరు

స్థానిక సచివాలయంలో సంక్షేమ పథకాలపై స్పెషల్ ఆఫీసర్ రమణ అధ్యక్షతన సమీక్ష గురువారం నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి అవసరాన్ని తెలియజేస్తూ నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామంలోని మూడు సచివాలయాల పరిదిలో ఇప్పటివరకు రూ.100 కోట్లను వివిధ పథకాల ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏ సంక్షేమ పథకాలైన అమలు చేశారా అని ప్రశ్నించారు. ఎవరి ఖాతాల్లో జమ చేయకుండా గత టిడిపి ప్రభుత్వం చేసిన అప్పుల డబ్బు ఏమైందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వదిలేసిన వర్గాలను గుర్తించి పార్టీలకు అతీతంగా పథకాలు అందించినట్లు తెలిపారు. ఈనెల 15న లంక గ్రామాల్లో అనేక కాలంగా పెండింగ్లో ఉన్న లంక భూముల పట్టాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదగా అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో ఎంతోమంది తమ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేసినప్పటికీ లంక భూముల పట్టాల విషయంలో ఏమీ చేయలేకపోయారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను విజయవంతం చేసిన వివిధ శాఖల అధికారులకు మంత్రి చేతుల బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు రామకృష్ణ, ఎంపీడీఒ ఐ సత్యనారాయణ, ఈఒపీఆర్డి రవిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ మురాల రాంబాబు, పంచాయితీ కార్యదర్శి మల్లికార్జునరావు, వేమూరు ఎఎంసి చైర్మన్ ఉప్పు శిరీష, వైసిపి నాయకులు ఉప్పు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

పిఎసిఎస్ చైర్పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు (చిన్న బుజ్జి), కో ఆప్షన్ సభ్యులు సలీం, కుందేటి రమేష్, చెన్నయ్య, ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్, తహశీల్దారు దూళి పూడి వెంకటేశ్వరరావు, ఈఓ పిఆర్డి ఊహారాణి, నాయకులు వేల్పూరి నాగేశ్వరరావు, చిన్నారి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న రేపల్లె మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ

రేపల్లె : ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమా న్ని మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ జెండా ప్రారంభించారు. పట్టణంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంపై ఆమె మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల నుంచి వచ్చిన ఆకాంక్షలతోనే తమ పార్టీ మ్యానిఫెస్టో రూపొందిందని అన్నారు. నాలుగున్నర ఏళ్ళల్లో తమ ప్రభుత్వం ఏం చేసిందో వివరిస్తామని అన్నారు. కోటి 40లక్షల కుటుంబాలు నేరుగా ప్రయోజనం పొందారని అన్నారు. వాళ్ళ జీవితాల్లో ఆ మేరకు మార్పు వచ్చిందని అన్నారు. రాజకీయంగా నిర్ణయాత్మక స్థాయికి ఎదిగారని అన్నారు. సంక్షేమమే అభివృద్ధని జగన్ నిరూపించారని అన్నారు. రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని కూడా దాటుకుని వచ్చామని అన్నారు. ప్రజలకు ఆర్థికంగా, ఆరోగ్య పరంగా ఒక భద్రతను, నమ్మకాన్ని జగన్ కల్పించారని తెలిపారు. చంద్రబాబు తన 5ఏళ్ల పాలనలో ఇచ్చిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108మాత్రమేనని, జగనన్న ప్రభుత్వం ఇప్పటి వరకు 4.93లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. అందులో పర్మినెంట్ ఉద్యోగాలు 2,13,662ని తెలిపారు. వార్డ్ కౌన్సిలర్లు తమ వార్డుల్లో జరిగిన అభివృద్ధిని, సంక్షేమం గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ విజయసారథి, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథగుప్తా, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వేటపాలెం ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్రీలక్ష్మి

వేటపాలెం : ఏపీకి జగన్ ఎందుకు అవసరం బుక్లెట్లను ఇంటింటికి పంపిణీ చేయాలని ఇన్చార్జి ఎంపీడీఒ సజ్జ శ్రీలక్ష్మి కోరారు. స్థానిక పంచాయతీ నందు ఏపీకి జగన్ ఎందుకు అవసరం కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగన్నరేళ్లుగా అమలు చేసిన ప్రత్యక్ష, పరోక్ష అభివృద్ధి పథకాలను వివరించారు. సమగ్ర అభివృద్ధి బొడ్డులను ఆవిష్కరించారు. పంచాయితీలో రూ.14కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. వివిధ రంగాల్లో వైసిపీ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన పురోగతి, సానుకూల మార్పులను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కార్యక్రమంలో ఎఒ ఐ కాశీవిశ్వనాథం, వైసిపి జెసిఎస్ కన్వీనర్ లేళ్ల శ్రీధర్, వైసిపి మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బికె డైరెక్టర్ అందే కృష్ణ, కార్యదర్శి శవనం రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న చిన్నగంజాం ఎంపిడిఒ స్వరూపరాణి

చిన్నగంజాం : ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి వాలంటీర్లు ఇంటింటికి వివరించాలని ఎంపీడీఒ కె స్వరూపరాణి తెలిపారు. చిన్నగంజాం సచివాలయం పరిధిలో కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇంటింటికి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరిస్తూ ప్రచురించిన బుక్ పంపిణీ చేయాలని చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టిన వైసీపీ ప్రభుత్వ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ గోపాలకృష్ణమూర్తి, వైసీపీ మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీ నల్లమోపు పద్మప్రియ, పంచాయతీ కార్యదర్శి ఎ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

సభలో పంగులూరు ఎంపిడిఒ రామాంజనేయులు

పంగులూరు : పేదల అండగా సంక్షేమ పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి అసరమని పలువరు వక్తలు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పంగులూరు-1 సచివాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఒ రామాంజనేయులు మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని 1350కుటుంబాలకు నాలుగున్నర సంవత్సరాల కాలంలో 33సంక్షేమ పథకాల ద్వారా రూ.26.28కోట్లు లబ్ది చేకూరిందని అన్నారు. ఇందులో 25ప్రత్యక్ష సంక్షేమ పథకాల ద్వారా రూ.21.46కోట్లు, 8పరోక్ష సంక్షేమ పథకాలు ద్వారా రూ.4.82కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డులు వేస్తున్నామని చెప్పారు. ఎవరికైనా సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందకపోతే వాలంటీర్ల ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకొని ఆ పథకాలను పొందవచ్చని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఆయా కుటుం బాలకు ఏఏ సంక్షేమ పథకాలు వర్తించాయో, ఏ పథకాలు రాలేదో తెలుసుకోవాలని చెప్పారు. సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. మండల ఉపాధ్యక్షులు, వైసిపి మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలంతా సంక్షేమ పథకాలు పొందారని అన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా ఎక్కడ సంక్షేమ పథకాలు ఆగకుండా అందించారని అన్నారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పాలన అందించేందుకు జగన్ సిద్ధంగా ఉన్నాడని అన్నారు. అనంతరం పంగులూరు బస్టాండ్ సెంటర్లో "మా నమ్మకం నువ్వే జగన్" జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకట సుబ్బారావు, పంచాయతీ సెక్రెటరీ సునీత, జెసిఎస్ ఇంచార్జ్ రఘురామిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఖాసీం ఖాన్, వైసిపి నాయకులు గుడిపూడి రామారావు, నూతల పాటి వీర రాఘవులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

భట్టిప్రోలు : సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరోమారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలంటూ వక్తలు పేర్కొన్నారు. భట్టిప్రోలు సచివా లయం1 కార్యాలయంలో ఎపికి జగనే ఎందుకు కావాలని అని కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారా రవికిరణ్మయి అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా గడచిన నాలుగున్నరేళ్లల్లో సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. భట్టిప్రోలు సచివాలయం1 పరిధిలో రు.76కోట్లు అందించినట్లు తెలిపారు. పేదల పక్షపతిగా జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా ప్రజలంతా ఐక్యమై గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి చెరువిదుల ఉదయ భాస్కరి, మండల అధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, ఉప సర్పంచ్ బూర్లే రాంప్రసాద్, సూరేపల్లి

జగన్ పాలన ప్రజాహితం : ఆమంచి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సభలో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెంపొందించడానికి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైసిపి ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ అన్నారు. మార్టూరు సచివాలయం -1లో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నాలుగున్నరేళ్ల జగన్ పాలన, గతంలో చంద్రబాబు పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2014ఎన్నికల్లో చంద్రబాబు 650హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని ఏ విధంగా నీరుగార్చాడో గుర్తు చేసుకోవాలని కోరారు. 2019ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రజలకు జవాబుదారీ పాలన అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను చేరవేస్తున్న జగన్‌ను మరో సారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గోరికపూడి నితిన్, సర్పంచ్ భూక్యా సుమితభాయ్, ఎంపిపి భూక్యా శాంతి భాయ్, వైసిపి మండల కన్వీనర్ షేక్ కాలేషావలి, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, కాకోలు రామారావు, కాకోలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మా భూములు చూపించండమ్మా !

◆ 46 ఏళ్ళ క్రితం పట్టాలు ఇచ్చారు భూములు చూపలేదు ◆ తహశీల్దారుకు వినతిపత్రం అందజేసిన పేదలు

ప్రజాశక్తి - పంగులూరు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇచ్చుకుంటే భూములు ఇస్తామన్నారు. ప్రభుత్వ మాటలు నమ్మి, ఆపరేషన్ చేయించుకున్నాం. అప్పట్లో పట్టాలు ఇచ్చారు. కాని భూములు ఇప్పటికీ చూపించలేదు. పట్టాలు ఇచ్చి 46ఏళ్లు అవుతుంది. ఇంతవరకు తమ భూములు ఎక్కడున్నాయో తమకు తెలియదని తెలిపారు. కోర్టులు కెళ్ళినా, అధికారులు చుట్టూ తిరిగినా తమ భూములు ఇంతవరకు చూపించలేదు. మీరైనా మా భూములు ఎక్కడున్నాయో చూపించి, మమ్మల్ని ఆదుకోండని మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన పేదలు తహశీల్దారు పద్మావతికి గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం 1976లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి భూములు ఇస్తామని ప్రకటించింది. మండలంలోని తూర్పు కొప్పెరపాడు, తూర్పు తక్కలపాడు, జనకవరం, అలవలపాడు, కోరిసపాడు మండలంలోని దైవాలరావూరు, రావినూతల గ్రామాలకు చెందిన 90మంది పేదలకు 1976డిసెంబర్ 10న పంగులూరులో ఒక శిబిరం ఏర్పాటు చేశారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఆపరేషన్ జరిగిన తర్వాత ఒక్కొక్కరికి 50సెంట్లు నుండి 75సెంట్లు వరకు ప్రభుత్వ భూమిని మంజూరు చేసింది. ఆపరేషన్ చేయించుకున్న 90మందిలో 68మందికి భూములు చూపించి పట్టాలిచ్చారు. తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన ఆరుగురికి, తూర్పు తక్కెలపాడు గ్రామానికి చెందిన 16మందికి కలిపి 22మందికి పట్టాలు ఇచ్చి భూములు మాత్రం ఇంతవరకు చూపించలేదు. తూర్పు కొప్పెరపాడులో ఉన్న ఆరుగురులో ఇప్పటికే ఐదుగురు లబ్ధిదారులు మరణించారు. కుంట ఆదాము ఒక్కడు మాత్రమే ఇప్పుడు మిగిలి ఉన్నాడు. గత 46సంవత్సరాల నుండి భూముల కోసం కోర్టుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇంత వరకు ఎవరు తమగోడు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు చూపించలేదని కుంట ఆదాం తెలిపాడు. ఈ విషయమై పేదలు తహశీల్దారు పద్మావతిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు రాయని వినోద్ బాబు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న పేదలందరికీ భూములు ఇస్తామని చెప్పి పట్టాలు ఇచ్చి భూములు చూపకపోవడం మోసం చేయడమేనని అన్నారు. అధికారులు పట్టాల్లో ఉన్న సర్వే నెంబర్లు ఆధారంగా ఇప్పటికైనా భూములు చూపించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారు పద్మావతి మాట్లాడుతూ ఈ భూములకు సంబంధించి కోర్టుల తీర్పులు, వాటి కాపీలను అందజేస్తే వాటిని పరిశీలించి పేదలకు న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పాలపర్తి రవి కుమార్, కుంట ఆదాం, పాలపర్తి సందీప్, వేమూరి బోసుబాబు, బెజ్జం దయానందం, పాలపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల వద్దకు చేర్చాల్సిన బాధ్యత బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలదేనని మాజీమంత్రి నక్క ఆనందబాబు సూచించారు. మండలంలోని ఐలవరం గ్రామంలో గురువారం టిడిపి సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నినాదంతో టిడిపి అమలు చేయనున్న పథకాలను వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతి, అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని అన్నారు. రాను ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. రాను ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. భూత్ ఇన్చార్జులు ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టిడిపి మండల కన్వీనర్ వాకా శేషుబాబు,

సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్క ఆనందబాబు

నాయకులు మాచర్ల నాగరాజు, వామనపల్లి కోటేశ్వరరావు, దీపాల ప్రసాద్, యశోద కృష్ణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని అద్దేపల్లి గ్రామంలో గురువారం టిడిపి నాయకులు, బూత్ ఇన్చార్జిలు ఎడ్ల జయశీలరావు, కంభం సుదీర్ ఆధ్వర్యంలో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నినాదంతో టిడిపి కరపత్రాలను ఇంటింటికి తిరిగి గురువారం పంపిణీ చేశారు. గత నాలుగున్నరలుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి అందే విధంగా కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. టిడిపి అధికారానికి వస్తే అమలు చేయనున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసిపి పాలనలో దళిత, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి చైతన్యం కలిగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్, టిడిపి నాయకులు సువ్వ సుబ్బారావు, కాకర్ల యేసు, పెరికల అజయ్, శ్రీనివాసరావు, సాంబశివరావు,దర్గారావు,రాజేష్ ఉన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం విద్యుత్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. విద్యుత్ శాఖ విజిలెన్స్ డిఈ తోటా శ్రీనివాసరావు, ఆపరేషన్స్ ఈఈ శ్రీనివాసులు, ఒంగోలు టౌన్ డిఈ వినయ్ కుమార్‌రెడ్డి, ఎడిఎ మోహనరావు, స్థానిక విద్యుత్ అధికారులు బృందాలుగా ఏర్పడి విద్యుత్ మీటర్లను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగిస్తున్న వారికి జరిమానాలు విధించారు. వివిధ గ్రామాల్లో అదనపులోడు వినియోగిస్తున్న 205మందికి రూ.8.24 లక్షల, విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్న నలుగురికి రూ.47వేలు, గృహ వినియోగానికి ఉపయో గించాల్సిన మీటర్లను వ్యాపార సంస్థలకు ఉపయో గిస్తున్న 13మందికి రూ.24800 జరిమానా విధించినట్లు ఏఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ వినియోగదారులు ఎటు వంటి విద్యుత్ చౌర్యానికి పాల్పడరాదని అన్నారు. విద్యుత్ చౌర్యం నేరమని అన్నారు. అనుమతికి మించిన లోడు వినియోగం కూడా చేయవద్దని సూచించారు. విద్యుత్ మీటర్లు సీలు తీయవద్దని చెప్పారు. పొర పాటును సీలు ఊడినట్లు గుర్తిస్తే అధికారులకు సమా చారం ఇవ్వాలని చెప్పారు. అలా చేసిన వారిని కఠినంగా శిక్షిస్తారని తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ చౌర్యానికి ఎవరైనా పాల్పడితే 94408 12358, 8074140274 నంబర్లలో ఫిర్యాదు చేయాలని కోరారు.

హక్కులకు భంగం కలిగితే చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి, సిడిపిఓ జి సుభద్ర, ఎంఇఓ ఎం సత్యనారాయణ అన్నారు. మండలంలోని గురుకుల బాలికల పాఠశాల, గురుకుల బాలుర పాఠశాల, నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ స్కూలు, అంగన్‌వాడీ కేంద్రాల ను గురువారం అకస్మిక తనిఖీ చేశారు. ఎస్ఎఫ్ఎస్ స్కూలులో వాష్‌రూంలు బాగాలేవని, బాలికలను ఉపాధ్యాయులు దండిస్తున్నారని, తాగు నీరు లేదని, పాఠశాల ఆవరణలోకి పాములు వస్తున్నాయని గుర్తిం చారు. వారం రోజుల్లోపు పరిష్కరిం చాలని సూచించారు. నెట్ వాల్స్ ఏర్పాటు చేసి పాములు రాకుండా చూడాలని ఆదేశించారు. బాలల హక్కులకు భంగం కలిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యా నికి నోటీసులు ఇవ్వాలని ఎంఇఓను ఆదేశించారు. వంట

గురుకుల పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న పద్మావతి

శాలను తనిఖీ చేసి వ్యర్థాలను తీయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. బాలికల వసతి గదులను పరిశుభ్రంగా లేనట్లు గుర్తించారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా లేదని, బాలలకు రుచికరమైన ఆహారం అందించాలని కోరారు. రికార్డులు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లో తప్పులు నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దీపాదేవి, సిఆర్‌పి సాయి, మహేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చవటపాలెం రాపర్ల గ్రామాల మధ్య రైల్వే ట్రాక్ ప్రక్కన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ మీన (48) రాపర్ల రైల్వే స్టేషన్‌లో పనిచేస్తు చవటపాలెంలో నివాసం ఉంటున్నారు. డ్యూటి నిమిత్తం రాపర్ల వెళుతుండగా విద్యుత్ తీగలు తలకు తగిలి అక్కడక్కడే మృతి చెందారు. ఎస్ఐ హరిబాబు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సభలో మాట్లాడుతున్న సాహితీవేత్త మహ్మద్ ఖాశిం

రచయిత ఇక్బాల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

సారే జహా సే అచ్చా హిందూ సితా హమారా అంటూ భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన గీతాన్ని రచించిన అల్లమా మహమ్మద్ ఇక్బాల్ జయంతిని అంతర్జాతీయ ఉర్దూ భాష దినోత్సవంగా జరుపుకుంటారని ప్రముఖ ఉర్దూ సాహితీవేత్త, ఉర్దూ టీచర్ జనాబ్ షేక్ మహమ్మద్ ఖాసిం వివరించారు. ఉర్దూ భాష విశ్వవ్యాప్త భాషని అన్నారు. ఇది భారతదేశంలో జన్మించిందని అన్నారు. ఈ భాషను ప్రముఖ సూఫీ తత్వవేత్త అమీర్ ఖుస్రో అభివృద్ధి పరచారని తెలిపారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ ఉర్దూ భాషా దినోత్సవ సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అధ్యక్షత వహించారు. ప్రముఖ తెలుగు కవి దాశరథి తెలుగు, ఉర్దూ తనకు రెండు కళ్ళు వంటివని ప్రకటించారని అన్నారు. డాక్టర్ నారాయణరెడ్డి ఉర్దూలో ప్రసిద్ధి చెందిన గజల్ ప్రక్రియను తెలుగులో కూడా ప్రవేశపెట్టి ఉర్దూ విశిష్టతను తెలుగువారికి తెలియజేశారని అన్నారు. మద్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ ఉర్దూ భాష చాలా మృదు మధురమైన భాషని, భావ ప్రకటనకు, కవితా సృజనకు ఉర్దూ అత్యంత అనుకూలంగా ఉంటుందని ప్రశంసించారు. ప్రముఖ సాహితీ వేత్త అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా వినియోగింపబడుతున్న భాషలో ఉర్దూ11వ స్థానంలో ఉందన్నారు. ఉర్దూ సాహిత్య ప్రక్రియకు చెందిన గజల్ రూబాయి అబాబీలు హైకులు వంటివి తెలుగులో కూడా ప్రజాదరణ పొందాయని అన్నారు. ఉర్దూలో సాహిత్యానికి నాలుగు జ్ఞాన పీఠ్ అవార్డులు లభించాయని తెలిపారు. ఈ సభలో ఆదం షఫీ, కస్తూరి శ్రీనివాసరావు, పువ్వాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళి, రాధాకృష్ణమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు ఉర్దూ భాష ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధ

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - వేటపాలెం

తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు న్యాయం పొందే హక్కు ఉందని చీరాల సీనియర్ సివిల్ జడ్జి ఎం సుధా అన్నారు. స్థానిక సర్వోదయ కాలనీ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఎం సుధా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం ఉచితంగా అందించాలనే ధ్యేయంతో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. న్యాయం సహాయం అవసరమైన వాళ్లు నేరుగా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులను కలిసి ఉచిత న్యాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం, న్యాయసేవాధికార సంస్థ కల్పిస్తున్న ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో న్యాయం పొందలేని పరిస్థితి ఎవ్వరికీ రాకూడదని అన్నారు. మహిళలు ప్రత్యేకించి చట్టాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్ బాబు, న్యాయవాది జికె ఈశ్వరి, జీడిపప్పు యూనియన్ ప్రెసిడెంట్ వి శ్రీనివాసరావు, కార్యదర్శి పద్మనాభుని బద్రీనాథ్, గోలి బాలకృష్ణమూర్తి, చిలంకూరి మనోజ్, చుండూరు సురేష్, మాజేడి సుబ్బారావు, వల్లంపట్ల శ్రీనివాసరావు, పత్తి శరత్, సుభాని పాల్గొన్నారు.

'ప్రజాశక్తి బుక్‌హౌస్'లో

బాలల పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-ఒంగోలు

బాలల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్యభవన్ రోడ్డులోని ప్రజాశక్తి బుక్ స్టాల్‌లో ఈ నెల 10 నుంచి 20 వరకు ప్రత్యేకంగా పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు బుక్‌హౌస్ ఇన్‌ఛార్జి పొణకల రజని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనలో సైన్స్, చరిత్ర, కథలు తదితర పిల్లలకు సంబంధించిన పుస్తకాలపై 10 నుంచి 20 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా 'జనం కోసం జనార్ధన్'

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం గురువారం ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ (త్రోవగుంట)లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా దామచర్ల జనార్ధన్ రావు ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ ఆయన సిఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, టిడిపి నాయకులు, కార్యకర్తలు గెలుపు కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు యర్రంనేని లక్ష్మీనారాయణ, మండువ రమేష్ బాబు, దేవబత్తిన అంజయ్య, కంటు సురేంద్ర, కోటపూరి ప్రభుదాస్,నావూరి కుమార్,కోటపూరి చిరంజీవి, మండువ తిరుమల, చిమట రవి, కండి హనుమంతరావు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి: కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు, నాయకులు అందరూ కషిచేసి పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుద్ధంటి చంద్రమౌళి, నర్రా తిరుపతయ్య, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, నక్కల పాండు దుడ్డు శామ్యూలు, పథ్వి లలిత మోహన్, గురవయ్య, నక్కల శ్రీను, ఎస్‌కే బాబు, బుర్ల చిన్న రాంబాబు, వీర్లంకా రెడ్డి, సోమయ్య, అందే ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కమిషనర్ రామచంద్రారెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-చీరాల

చీరాల మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి ఉద్యోగోన్నతి లభించింది. ఇప్పటి వరకు గ్రేడ్-1 కమిషనర్‌గా ఉన్న రామచంద్రారెడ్డికి స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ నుండి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం కమిషనర్ ఛాంబర్‌లో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకర్‌రావు, చీమకుర్తి బాలకష్ణ, గోలి జగదీష్ కుమార్, గోలి స్వాతి, కలవకూరి యానాదిరావు, నాయకులు షేక్ సుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి, కోడూరి శివప్రసాదరెడ్డి, మున్సిపల్ డిఇ ఐసయ్య , ఉమా శంకర్, వరదయ్య, మున్సిపల్ సిబ్బంది రామచంద్రారెడ్డి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చీరాల

చీరాల పట్టణంలో గురువారం విద్యుత్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చీరాల డివిజన్ విద్యుత్ ఈ ఈ కే.జాన్ థామస్ అధ్వర్యంలో సిబ్బంది 34 బందాలుగా విడిపోయి మొత్తం 2800 సర్వీసులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సిబ్బంది చేసిన తనిఖీలలో లోడ్ అదనంగా వాడుచున్న 81 సర్వీసులకు గుర్తించామన్నారు. వారి అందరి నుండి రూ.4.30 లక్షల అపరాధ రుసుము విధించటం జరిగిందన్నారు.

సుబ్రహ్మణ్యంకు ఎమ్మెల్యే బుర్రా పరామర్శ

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పోల్లా సుబ్రహ్మణ్యంను కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, నాగూర్ యాదవ్, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనం ప్రారంభం

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల జిల్లా, వెదుళ్ళపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న పోలీస్‌క్వార్టర్స్‌లో ఒక భవనాన్ని పునర్నిర్మించి పోలీస్ డాగ్‌స్క్వాడ్ విభాగానికి అనుకూలంగా పోలీస్ జాగిలాలకు కెన్నెల్స్ ఏర్పాటు చేశారు. ఈ భవనాన్ని గురువారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు, మిస్టరీగా మారిన కేసులలో నిందితుల ఆచూకీ కనుగొనడంలో జాగిలాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. మనుషులకు సాధ్యం కాని పనిని జాగిలాలు సునాయాసంగా చేస్తూ నేర పరిశోధనలో పోలీస్ శాఖకు విశేష సేవలు అందిస్తున్నాయన్నారు. హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జరిగిన సమయంలో నిందితులను పట్టించడం, పేలుడు పదార్థాలను గుర్తించడంలో జాగిలాల పాత్ర కీలకమైనదని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం టైగర్ (స్నిఫర్), ఫాక్సీ (ట్రాకర్), షాడో (ట్రాకర్), బిట్టు (స్నిఫర్), చెర్రీ (స్నిఫర్), బికో (స్నిఫర్) అను 6 జాగిలాలు ఉన్నాయన్నారు. జాగిలాలను సంరక్షించడానికి సరైన సదుపాయాలు లేకపోవడంతో జిల్లాలోని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ క్వార్టర్స్‌లోని ఒక భవనాన్ని పునర్నిర్మించి అందులో జాగిలాలకు అవసరమైన కెన్నెల్స్ నిర్మించి, జాగిలాలను సంరక్షించే సిబ్బంది ఉండటానికి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. పోలీస్ జాగిలాలు, వాటి సంరక్షకుల కోసం నిర్మించిన పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని వారి కావలసిన సదుపాయాలను ఒక్కొక్కటిగా కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏ.ఆర్.డి.ఎస్.పి ఎం.డి. హెచ్ ప్రేమ్‌కుమార్, బాపట్ల డి.ఎస్.పి టి.వెంకటేశులు, చీరాల డిఎస్‌పి ఎస్.ప్రసాదరావు, రేపల్లె డిఎస్‌పి టి.మురళీకష్ణ, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, హెూమ్ గార్డ్స్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వేణుగోపాలరెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరనాయక్, బి.డి టీమ్ ఆర్.ఎస్.ఐ ఎమ్.శ్రీనివాసులు, వెదుళ్ళపల్లి ఎస్సై ఎమ్.అనిత, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘాటెక్కిన ఉల్లి

- రూ.70కి చేరిన ఎర్రగడ్డలు

- నిత్యావసరాల ధరలూ పైపైకి..

ప్రజాశక్తి-పీసీపల్లి

ఉల్లిపాయలు ఘాటెక్కాయి. ధరలు కొండెక్కి కూర్చున్నాయి. పేదలు, మధ్య తర గతి ప్రజలు కూడా నిత్యావసరంగా ఉల్లి పాయలు కొనుగోలు చేస్తారు. వారం రోజుల్లో 130 శాతం ధరలు పెరగడంతో సామాన్య మానవుడు ఉల్లిపాయలు కొను క్కోలేకపోతున్నాడు. రెండు వారాల క్రితం రూ.30 ఉండగా రెండు రోజులు నుంచి రూ.70 పలుకుతున్నాయి. నిత్యావసరాల ధరలూ కూడా నింగినంటుతున్నాయి. మినపగుండ్లు కూడా గతంలో కిలో రూ.120 ఉండగా ప్రస్తుతం రూ.140కి చేరాయి. పీసీపల్లికి చెందిన కిరాణిషాపు యజమాని శ్రీను మాట్లాడుతూ వారానికి 50 కిలోలు ఉల్లిపాయలు ఉండే బస్తాలు ఆరు అమ్మేవాళ్లమని, ప్రస్తుతం ధర పెరగడంతో రెండు బస్తాలు కూడా అమ్మడం లేదని తెలిపారు. అరకిలో చొప్పున కొనేవారు రోజుకు పది మంది కూడా రావడం లేదన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రం

ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రేణంగివరం-కొరిశ పాడు జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. జాతీయ రహదారిపై నిర్మిం చిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రం విని యోగంపై జాతీయ రహ దారుల ప్రాధికార సంస్థ అధికారులతో కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్ లో గురువారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ కేంద్రాన్ని భవిష్యత్తు అవసరాల కోసం జాతీయ రహదారిపై నిర్మించినట్లు చెప్పారు. బాపట్ల జిల్లా పరిధిలో రేణంగివరం-కొరిశపాడు జాతీయ రహదారిపై నిర్మించిన కేంద్రాన్ని భారత ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురానుందన్నారు. వైమానిక దళానికి సంబంధించిన విమానాలు, హెలికాప్టర్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటేటర్ వద్ద నిలుస్తాయన్నారు. జాతీయ రహదారిపై నిర్మించిన కేంద్రాన్ని ఈనెల 15 నుంచి 30వ తేదీ లోగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కేంద్రాన్ని ప్రారంభించడానికి పోలీసుల రక్షణ చర్యలపై ఆయన చర్చించారు. సమావేశంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవేష్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

జగనే మళ్లీ సిఎం కావాలి: బూచేపల్లి

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందంజలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జగన్మోహనరెడ్డి గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయలేని సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి.. దేశంలోనే నంబర్‌వన్ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా జగన్మోహనరెడ్డిని ఏమీ చేయలేరని, ప్రతి ఒక్కరూ అహర్నిశలూ పాటుపడి జగన్మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్, జడ్పి సిఈఓ జాలారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె ఫజులుల్లా, వైసిపి పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తప్పెట బాబూరావు, భీమన వెంకటరావు, పత్తి కోటేశ్వరరావు, యల్లయ్య, పొదిలి కాశయ్య, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, వేంకటరావు, ఆముదాల పల్లి రామబ్రహ్మం పాల్గొన్నారు.

చెక్కులు అందజేసిన వెంకాయమ్మ

చీమకుర్తి ఒకటవ సచివాలయం పరిధిలో స్వయం సంఘాలకు చెక్కులను జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అందజేశారు. దీనికి ముందుగా ఆమె స్థానిక సాక్షిరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలధారణ ధరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు.